నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక
తెలంగాణ జిల్లాలు
శనివారం 30, డిసెంబర్ 2023 పేజీలు: 04



వరంగల్ ఎంపీ టికెట్ ఇవ్వాలని కోరుతూ ఎమ్మెల్యే హరీష్ రావుకు వినతి పత్రం అందజేసిన జెడ్పిటిసి మంగళపల్లి శ్రీనివాస్

2

## వరంగల్ పార్లమెంట్ ఎన్నికల బరిలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా..

# అవకాశం కల్పించండి



ఎర్రబెల్లికి వినతి పత్రం అందజేసిన మంగళపల్లి శ్రీనివాస్

**తొర్రూర్ (నేటి ఫోకస్ న్యూస్)డిసెంబర్ 29 :** పాలకుర్తి నియోజకవర్గ పరిధిలో తొర్రూర్, పెద్దవంగర, రాయపర్తి మండలాలకు చెందిన ముఖ్య నాయకుల సమక్షంలో మంగళపల్లి శ్రీనివాస్ రాష్ట్ర మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావుకి తొర్రూరు మండల పార్టీ కార్యాలయంలో వరంగల్ పార్లమెంట్ ఎన్నికల బరిలో బిఆర్ఎస్ అభ్యర్థిగా అవకాశం కల్పించాలని వినతి పత్రం అందజేశారు.






2 లో



## దివంగత నేత రాగ్యనాయక్ 22వ వర్ధంతి

### రక్తదానం చేసిన శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి



2 లో

**మిర్యాలగూడ డిసెంబర్ 29: ( నేటి ఫోకస్ న్యూస్)**

మాజీ శాసనసభ్యులు దివంగత నేత రాగ్యనాయక్ 22వ వర్ధంతి సందర్భంగా మిర్యాలగూడ రాజీవ్ భవన్, ఆర్.టి.సి. బస్ స్టాండ్

## ఆడపిల్లను రక్షిద్దాం ఆడపిల్లలను చదివిద్దాం

- అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే
-అంగన్వాడీల సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్తా



2 లో



## ప్రధానమంత్రి జన్ మన్ ద్వారా చెంచు పెంటల ప్రజల సుస్థిరమైన జీవనోపాధికి ప్రణాళికలు సిద్ధం

**- నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ పి. ఉదయ్ కుమార్**

# ప్రధానమంత్రి జన్ మన్ ద్వారా చెంచు పెంటల ప్రజల సుస్థిరమైన జీవనోపాధికి ప్రణాళికలు సిద్ధం

**- ప్రధానమంత్రి జన్ జాతీయ ఆదివాసి న్యాయ అభియాన్ కరదీపిక ఆవిష్కరణ**

**- జిల్లా కలెక్టర్, చీఫ్ మేనేజర్ మహిళలతో కరదీపిక ఆవిష్కరణ ప్రారంభం**

**- కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ప్రతి ఒక్కటి చెంచులకు దరిచేరాలి**

**- నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ పి. ఉదయ్ కుమార్**

ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్) చారకొండ వెంకటేష్ డిసెంబర్ 29:

ప్రతి చెంచు వ్యక్తికి ఆధార్ కార్డ్, ఆయుష్మాన్ భారత్ కార్డు, జన్ మన్ బ్యాంక్ అకౌంట్, కిసాన్ క్రెడిట్ కార్డులను అందించాలి,

నాగర్ కర్నూల్ జిల్లాలోని చెంచుల జీవనోపాదులు మెరుగుపరిచేందుకు పిఎమ్ జన్జాతి ఆదివాసి న్యాయ మహా అభియాన్ (పిఎమ్ %--% జన్ మన్) పథకం ద్వారా లబ్ధి చేకూరించేలా చెంచుల సుస్థిరమైన జీవనస్థితిగతుల పూర్తిస్థాయి వివరాలను సిద్ధం చేసినట్లు జిల్లా కలెక్టర్ ఉదయ్ కుమార్ తెలిపారు.

శుక్రవారం సాయంత్రం మన్ననూర్ ఐటిడిఏ కార్యాలయంలో కేంద్ర ప్రభుత్వ ప్రతినిధి చీఫ్ మేనేజర్ భాగ్యరాజ్ తో కలిసి చెంచుపెంటల స్థితిగతులు, ప్రధాన మంత్రి జనజాతి ఆదివాసీ న్యాయ మహా అభియాన్ ద్వారా గృహాలు మరియు నివాసాలను సురక్షిత గృహాలు, స్వచ్ఛమైన తాగునీరు మరియు వంటి ప్రాథమిక సౌకర్యాలు పారిశుధ్యం, విద్య, ఆరోగ్యం మరియు పోషణకు మెరుగైన ప్రాప్యత, రహదారి మరియు టెలికాం కనెక్టివిటీ మరియు స్థిరమైన జీవనోపాధి అవకాశాల 11 అంశాలపై జిల్లా కలెక్టర్ ఉదయ్ కుమార్ సమీక్షించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.....

కేంద్ర ప్రభుత్వం ద్వారా చెంచులకు సుస్థిర గృహాలు పరిశుద్ధమైన త్రాగునీరు విద్య ఆరోగ్యం పోషకాహారం రోడ్లు టెలికం కనెక్టివిటీ లాంటి 11 అంశాలను ఏర్పాటు చేసేందుకు ప్రధానమంత్రి జన జాతి ఆదివాసి న్యాయ మహా అభియాన్ ద్వారా కేంద్ర ప్రభుత్వం వసతులను కల్పించనున్నట్లు కలెక్టర్ తెలిపారు.

ప్రతి చెంచు చెంచు కుటుంబంలోని ప్రతి వ్యక్తికి ఆధార్ కార్డు, ఆయుష్మాన్ భారత్ కార్డు ఉండేలా చూడాలన్నారు.

గిరిజన చెంచు ప్రజలు అటవీ ప్రాంతాలలోని కుటుంబాలు, ఆవాసాలను రహదారులు, టెలి కమ్యూనికేషన్లు, విద్యుత్, సురక్షిత గృహాలువంటి ప్రాథమిక సౌకర్యాలతో అనుసంధానించే ప్రణాళిక రూపొందించి భారత ప్రభుత్వానికి నివేదికలను అందించే ప్రణాళికలపై ఆయన అధికారులను ఆదేశించారు.

ముఖ్యంగా చెంచు ప్రజలకు పరిశుభ్రమైన తాగునీరు, పారిశుధ్యం, విద్య, ఆరోగ్యం, పోషణల మెరుగైన లభ్యతసహా సుస్థిర జీవనోపాధి అవకాశాలు కల్పించేందుకు అధికారులు కృషి చేయాలన్నారు.

వీటితోపాటు కేంద్ర ప్రభుత్వంలోని 9 మంత్రిత్వశాఖల పరిధిలోగల 11 ప్రస్తుత కార్యక్రమాల సమన్వయంతో ఈ కార్యక్రమం అమలు చేయబడుతుందన్నారు. అందులో'పిఎంజిఎస్'వై, పిఎంజిఎవై, జల్ జీవన్ మిషన్ తదితరాలన్నిటినీ మారుమూల ఆవాసాలు వర్తింపజేసేలా కొన్ని పథకాలను అమలు చేసేలా ప్రణాళికలను రూపొందించి అందజేయనున్నట్లు ఆయన తెలిపారు.

దీంతోపాటు 'పిఎంజెఎవై చెంచు ప్రజల ఆరోగ్య రక్తహీనత వ్యాధి నిర్మూలన, క్షయ నిర్మూలన, వందశాతం రోగనిరోధక టీకాలు, పిఎం సురక్షిత మాతృత్వ యోజన, పిఎం మాతృ వందన యోజన, పిఎం పోషణ్, పిఎం జన్ ధన్ యోజన తదితరాలన్నీ క్షేత్ర స్థాయిలో అమలయ్యేలా అధికారులు కృషి చేయాలని ఆదేశించారు.

వీటికి సంబంధించిన అన్ని శాఖల అధికారులు చెంచు పెంటల్లో నివసించే చెంచు గృహాల సమగ్ర సమాచార వివరాలను సేకరించిన వాటిని సమర్పించాలని సూచించారు.

చెంచు ప్రజల సుస్థిర జీవనోపాదుల కల్పనకు సమగ్ర సమాచార వివరాలను సేకరించడం పూర్తయిందని తెలిపారు.

అదేవిధంగా నల్లమల అటవీ ప్రాంతంలో 20 చెంచుగుడాలు టైగర్ రిజర్వ్ జోన్ పరిధిలో ఉన్నాయని, విద్యుత్తు ఏర్పాటుకు అవకాశం లేని కారణంగా సోలార్ ద్వారా విద్యుత్ ఏర్పాటు చేయడం జరిగిందని, చెంచు గృహాల నిర్మాణాలతోపాటు మంచినీటి వసతి కల్పించడం జరిగిందని తెలిపారు.

అదేవిధంగా ముఖ్యంగా పర్యాటక కేంద్రంగా అభివృద్ధిపరిచి చెంచుల ఆర్థిక జీవనోపాధికి ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు తయారు చేయడం జరిగిందని తెలిపారు.

విద్య వైద్యం త్రాగునీరు తదితర అంశాల పట్ల పూర్తిస్థాయిన అధ్యయనం చేసి మెరుగైన సదుపాయాల కల్పనకు కృషి చేయడం జరుగుతుందని, అందుకు అనుగుణంగానే ప్రణాళికలను రూపొందించడం జరుగుతుందని, కలెక్టర్ ఉదయ్ కుమార్ సమావేశంలో వివరించారు.

కేంద్ర ప్రభుత్వ ప్రతినిధి చీఫ్ మేనేజర్ భాగ్యరాజ్ మాట్లాడుతూ....

విద్య, వైద్యం అంగన్వాడి, విద్యుదీకరణ, మంచినీటి రహదారులు గృహ నిర్మాణం తదితర అంశాలపై ప్రణాళికలను రూపొందించి అందించాలని కోరారు.

భారత ప్రభుత్వం గిరిజన ఆవాసాల ప్రజల అభ్యున్నతికై కృషి చేస్తుందని అందుకు అనుగుణంగా క్షేత్రస్థాయిలో అధికారులు కృషి చేయాలన్నారు. ప్రజలకు అవగాహన కల్పించేలా కార్యక్రమాలు నిర్వహించాలని మీడియా సోషల్ మీడియా ద్వారా ప్రచారాలు నిర్వహించి గిరిజన ఆవాస ప్రజలను చైతన్య పరచాలని సూచించారు.

ప్రధానమంత్రి జన్ జాతీయ ఆదివాసి న్యాయా అభియాన్ కరదీపికను జిల్లా కలెక్టర్ చీఫ్ మేనేజర్ భాగ్యరాజ్ చెంచు మహిళలతో కలిసి ఆవిష్కరించారు. ఈ సమావేశంలో గిరిజన సంక్షేమ శాఖ అధికారి కమలాకర్ రెడ్డి, జిల్లా పీసా కోఆర్డినేటర్ లలిత, జిసిసి మేనేజర్ మన్ననూర్ ఐటిడిఏ మేనేజర్ జాఫర్ హుస్సేన్ డిపిఎం లక్ష్మయ్య, అరుణ దేవి, ఏపిడి చంద్రశేఖర్, డిపిఎంలు వెంకటేష్, సుధాకర్, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

# ఆడపిల్లను రక్షిద్దాం ఆడపిల్లలను చదివిద్దాం

అచ్చంపేట నియోజకవర్గం నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఆర్ భరత్ డిసెంబర్ 29

నాగర్ కర్నూలు జిల్లా లింగాల మండలం లోని ఐ సి డి సి అంగన్వాడీ టీచర్లు ఏర్పాటు చేసిన ఆడ పిల్లలను రక్షిద్దాం ఆడపిల్లలను చదివిద్దామని అవగాహన కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ పాల్గొన్నారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ సమాజంలో అన్ని రంగాలలోనూ ఆడపిల్లలు ముందంజలో ఉండాలని అదేవిధంగా ఆడపిల్లల హక్కులను కాపాడుకోవాలని మరియు ఆడపిల్లలను ప్రతి ఒక్కరిని చదివిచ్చి ఉన్నంత స్థాయికి వెళ్లే విధంగా చూడాలని తెలియజేశారు. ఆడపిల్లలంటే ఆదిశక్తితో సమానంగా ఉండాలని తెలియజేస్తూ వారికి రక్షణగా ఈ సమాజం ఉండాలని తెలియజేశారు. మరియు ఆడపిల్లలు, చిన్నపిల్లలకు,స్త్రీల కోసం,బాలింతల కోసం పనిచేస్తున్న అంగన్వాడీ టీచర్లు మరియు ఆయాల సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారమయ్యే



విధంగా కృషి చేస్తానని అదేవిధంగా శిథిల వ్యవస్థకు వచ్చిన అంగన్వాడి లను పునర్నిర్మానం చేస్తానని వారికి భరోసా కల్పించడం జరిగినది. ఈ సందర్భంగా ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత మొదటి సారిగా అంగన్వాడీ టీచర్లు మరియు ఆయనతో ఏర్పాటుచేసిన సమావేశానికి మొదటిసారి రావడంతో ఎమ్మెల్యేగా డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ను అందరూ కలిసి సన్మానం చేయడం జరిగినది. ఏ కార్యక్రమంలో అచ్చంపేట జడ్పిటిసి మంత్రి నాయక్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు శ్రీనివాస్ రావు,అనంతరెడ్డి అంగన్వాడీ టీచర్లు, ఆయలు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొనడం జరిగినది.

# వరంగల్ పార్లమెంట్ ఎన్నికల బరిలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా అవకాశం కల్పించిండి

(మొదటిపేజీ తరువాయి..)

ఈ సందర్భంగా ఎర్రబెల్లి దయాకర్ రావు తో శ్రీనివాస్ మాట్లాడుతూ నేను ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలకంగా పని చేశానని మరియు సామాజిక కార్యకర్తగా ప్రస్తుతం జెడ్పిటిసి మరియు మహబూబాబాద్ జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్ కొనసాగుతున్ననీ బిఆర్ఎస్ పార్టీకి మరియు మీకు వీర విధేయుడిగా ఉన్నానని బిఆర్ఎస్ పార్టీ కి నమ్మకంగా పని చేశానని మంగళపల్లి శ్రీనివాస్ అన్నారు ఈ సందర్భంగా పార్టీ నాయకులు కూడా మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పార్టీ నాయకులు డాక్టర్ పోనుగోటి సోమేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు పసుమర్తి సీతారాములు, మున్సిపల్ చైర్మన్ రామచంద్రయ్య, వైస్ చైర్మన్ రెడ్డి సర్పంచులు కాలు నాయక్ వెంకన్న సరోజ ఉమా సోమన్న కౌన్సిలర్లు శ్రీనివాసరావు బిఆర్ఎస్ నాయకులు కుర్ర శ్రీనివాస్ దొంగరి శంకర్ కర్నే నాగరాజు రాయి శెట్టి వెంకన్న ఉపేందర్ యువజన నాయకులు పార్టీ నాయకులు సోషల్ మీడియా నాయకులు.

# వరంగల్ ఎంపీ టికెట్ ఇవ్వాలని కోరుతూ ఎమ్మెల్యే హరీష్రావుకు వినతి పత్రం అందజేసిన జెడ్పిటిసి మంగళపల్లి శ్రీనివాస్

మహబూబాబాద్ (నేటి ఫోకస్ న్యూస్)డిసెంబర్ 29:

రానున్న పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో వరంగల్ ఎస్సీ ఎంపీ స్థానానికి పోటీచేయడానికి బీఆర్ఎస్ పార్టీ తరుపున నాకు అవకాశం కల్పించాలని కోరుతూ.. శుక్రవారం మాజీ మంత్రి వర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు ఆశీస్సులతో మాజీ మంత్రి వర్యులు,సిద్ధిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావును మార్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆశీస్సులతో హరీష్ రావు కు వినతి పత్రం అందజేశాను అన్నారు హరీష్ రావు కూడా సానుకూలంగా స్పందిచారని శ్రీనివాస్ తెలిపారు..

# దివంగత నేత రాగ్యనాయక్ 22వ వర్ధంతి

(మొదటిపేజీ తరువాయి..)

ఆవరణలో నిర్వహించిన పలు కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే బత్తుల లక్ష్మరెడ్డి అనంతరం వారి విగ్రహానికి పుల మాలవేసి నివాలులర్పించినారు. ఈ సందర్భంగా బస్ స్టాండ్ ఆవరణలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ప్రారంభించి వారే స్వయంగా రక్తదానం చేసి వారిపై ఉన్న ప్రేమను చాటుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బలహీనవర్గాల నేతగా రాష్ట్రంలో పేరొందిన నేత అని కాంగ్రెస్ పార్టీకి వారు సేవలు మరువలేనివి అని అన్నారు. ప్రతి నిత్యం పేదల కోసం కొట్లాడుతూ ఉండే రాగ్య నాయక్ చివరికి అడవి అన్నల తూటలకు బలికావడం చాలా బాధాకరం అన్నారు. రానున్న రోజుల్లో వారి ఆశయ సాధనలో భాగంగా కాంగ్రెస్ సైనికులుగా మన వంతు కృషి చేయాలని కాంగ్రెస్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో మాజీ యం.యల్.సి చిప్ విప్ భారతి రాగ్య నాయక్, డీ.సీ.సీ శంకర్ నాయక్, స్కైలాబ్ నాయక్, దామరచర్ల మండల యం.పీ.పీ నందిని రవితేజ, చిర్రుమరి కృష్ణయ్య, రామలింగయ్య, గాయం ఉపేందర్ రెడ్డి, నాగు నాయక్, తమ్మడపోయిన అర్జున్, వేణుగోపాల్ రెడ్డి, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.



# అయ్యప్ప స్వాముల మహా పడిపూజ



**ఉమ్మడి మెదక్ జిల్లా నేటి ఫోకస్ న్యూస్, బామిని రఘుపతి, 28 డిసెంబర్**


26 వ మహాపడిపూజ వెంకటాపురం నాగేష్ గురు స్వామి వెంకటాపురం సత్యనారాయణ వెంకటాపురం జీవన్,శ్రీనివాస్, సూర్య, కన్య స్వామి వినయ్, వికాస్, రోహిత్ కన్నె స్వామి శ్రీనివాస్,అక్షజ్, కన్నె స్వామి వారి కుటుంబ సభ్యుల అందరి సమక్షంలో జరుపుకున్నటువంటి అయ్యప్ప స్వాముల మహా పడిపూజ సదాశివపేట పట్టణంలోని అయ్యప్ప స్వామి దేవాలయంలో అంగరంగ వైభవంగా ఆ యొక్క అయ్యప్ప స్వామికి పాలభిషేకం నెయ్యిబిశేగం చందన అభిషేకం కుంకుమభిషేకం భస్మాభిషేకం కనకాభిషేకం పూలాభిషేకం రకరకాల ఫలాలతో పంచామృతా అభిషేకము స్వామివారిని టెంక నిరాభిషేకంతో ఆ యొక్క స్వామివారిని పట్టు వస్త్రాలతో వజ్ర క్రీటాలతో పూలమాలలతో నుదుటన తిలకమద్ది ఆ యొక్క స్వామివారిని అంగరంగ వైభవంగా అలంకరించి బంగారు పల్లకిలో ఆ యొక్క స్వామివారిని అయ్యప్ప స్వామి భక్తులు స్వామి పల్లకిని మూసుకొని స్వామివారిని ఉయ్యాలలోవుతున్నాడు అని పాటలు పాడుకుంటూ చిందులు వేస్తూ భక్తి పరవశంలో అయ్యప్ప స్వామి దేవాలయ ప్రాంగణంలో పల్లకి సేవ జరుపుకొన్నారు

కన్నె స్వాములు 18 మెట్లకు మెట్టు మెట్టుకు కలిశాన్ని అలంకరించి మెట్టు మెట్టుకు రంగురంగు పూలతో టెంకాయలతో పూజ చేసినాతదంతరం కన్నె స్వాములందరూ ఆ యొక్క కలిశాలను తన యొక్క శిరస్సుపై ధరించుకొని ఆలయ ప్రాంగణం చుట్టూ ప్రదక్షణ చేసుకొని గురు స్వామి చేతులమీదుగా అందులో ఉన్నటువంటి పవిత్రమైనటువంటి గంగాజలాలతో పువ్వులతో కన్నె స్వాములకు ఆశీర్వదించడం భజన మండలి భక్త బృందం వారు ఆ యొక్క స్వామివారి ఆటలో పాటలు పాడుతూ వచ్చినటువంటి భక్తులకు స్వాములకు ఆనంద పరచడము జరిగినది అయ్యప్ప స్వాములు అందరికీ వచ్చినటువంటి భక్తులందరికీ అల్పాహారము తీర్థ ప్రసాదములు స్వీకరించడం జరిగినది

# టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడిగా విరాహత్ అలీ

**-శుభాకాంక్షలు తెలిపిన టీయుడబ్ల్యూజే వనపర్తి జిల్లా నాయకులు**

**వనపర్తి ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్) జి. శ్రీనివాస్ జగత్ పల్లి డిసెంబర్ 29:**



తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టీయూడబ్ల్యూజే) రాష్ట్ర అధ్యక్షుడిగా సీనియర్ పాత్రికేయులు కే.విరాహత్ అలీ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. రెండు పర్యాయాలుగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కొనసాగుతున్న విరాహత్ అలీ, రాష్ట్రంలోని అన్ని జిల్లాల అధ్యక్ష, కార్యదర్శులు, యూనియన్ సభ్యుల మద్దతుతో శుక్రవారం నాడు రాష్ట్ర ఎన్నికల రిటర్నింగ్ అధికారి రవీంద్ర శేష, సహాయ ఎన్నికల అధికారి మల్లయ్యలకు నామినేషన్ సమర్పించారు. అయితే నామినేషన్లకు డిసెంబర్ 29 చివరి రోజు కావడం, ఒకే ఒక నామినేషన్ అందడంతో విరాహత్ అలీ ఎన్నిక ఏకగ్రీవమైంది. నామినేషన్ కార్యక్రమంలో ఇండియన్ జర్నలిస్ట్స్ యూనియన్ (ఐజేయూ) జాతీయ అధ్యక్షులు కే. శ్రీనివాస్ రెడ్డి, ఐజేయూ స్టీరింగ్ కమిటీ సభ్యులు, ఆం.ప్ర.ప్రభుత్వ జాతీయ మీడియా సలహాదారు దేవులపల్లి అమర్, ఐజేయూ జాతీయ కార్యదర్శి వై.నరేందర్ రెడ్డి, ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా మాజీ సభ్యులు ఎం.ఏ.మాజీద్, జాతీయ, రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు. రాష్ట్ర అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన విరహత్ అలీకి టియుడబ్ల్యూజే (ఐజేయు) వనపర్తి జిల్లా జర్నలిస్టులు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం %ఖఔజీ ( ×జీఖ%) జాతీయ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, జాతీయ సలహాదారు దేవులపల్లి అమర్ లను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి డి.మాధవరావు, జాతీయ కౌన్సిల్ సభ్యులు కె. ప్రశాంత్, ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షులు కొండన్న యాదవ్, జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు పొర్లరెడ్డి, మన తెలంగాణ స్టాఫ్ రిపోర్టర్ బి.రాజు, వార్త స్టాఫ్ రిపోర్టర్ రాము, రాజేందర్, %ఎ%6 తేజ వర్ధన్,%చీఎ% అంజి లు పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సందర్శించిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అంబరీష్

**మహబూబాబాద్ (నేటి ఫోకస్ న్యూస్)డిసెంబర్ 29:**



జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అంబరీష్ శుక్రవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కంబాలపల్లి పరిధిలోని మిరియాల పెంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం గంగారం, హెల్త్ వెల్నెస్ సెంటర్లను అధికారులతో కలిసి సందర్శించి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ 12 వారాల లోపు గర్భిణీ స్త్రీలు రికార్డు నమోదు చేయాలని సాధారణ ప్రసవాలు అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చేయాలని మూడు నాలుగు చెకప్ లు ఏరియా హాస్పిటల్ లో చేయించాలని, ఏరియాలో గర్భిణీ స్త్రీలకు సంబంధించిన గైనకాలజిస్ట్ డాక్టర్ తో మరి స్కానింగ్ ఉండునని ఆశా కార్యకర్తలు అందరూ ప్రజల్లో అవగాహన కల్పించాలని, అదేవిధంగా అసంక్రమిత వ్యాధులైన బీపీ, షుగర్, క్యాన్సర్ వ్యాధులను ప్రాథమికంగా గుర్తించి, మందులు అందించాలని వ్యాధి నిరోధక టీకాలు 100% అయ్యేటట్టుగా చూడాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ కృష్ణార్జునరావు, డిపిఓ రుక్మద్దీన్, వైద్యాధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.



# క్రీడల వల్ల ఫిజికల్ ఫిట్నెస్ తో పాటు మానసిక దృఢత్వం

**-ఉద్యాన విశ్వవిద్యాలయ వైస్ ఛాన్స్ లర్ డాక్టర్ నీరజా ప్రభాకర్**

**వనపర్తి ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్) జి. శ్రీనివాస్ జగత్ పల్లి డిసెంబర్ 29:**

క్రీడల వల్ల ఫిజికల్ ఫిట్ నెస్ తో పాటు మానసిక ధృఢత్వం ఏర్పడుతుందని కొండా లక్ష్మణ్ తెలంగాణ రాష్ట్ర ఉద్యాన విశ్వవిద్యాలయం వైస్ ఛాన్స లర్ డాక్టర్ నీరజా ప్రభాకర్ అన్నారు. వనపర్తి జిల్లా పెద్దమందడి మండలం కళాశాల క్రీడా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఆటల పోటీల ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులతో కలిసి క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చదువుతో పాటు క్రీడలకు సమ ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. ఒత్తిడి రహిత వాతావరణంలో విద్యార్థులు చదువుతోపాటు క్రీడల పై దృష్టి సారించాలని కోరారు. అనంతరం ప్రభుత్వ రంగ సంస్థలు విడుదల చేసిన కూరగాయల పంటల రకాలపై పరిశోధన నిర్వహించాలని రైతులకు అలాంటి టెక్నాలజీ తెలుపాలని సూచించారు. అనంతరం విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో డీన్ ఆఫ్ స్టూడెంట్ అఫైర్స్ డాక్టర్ డి. విజయ, కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ పిడిగం సైదయ్య, ఎస్టేట్ ఆఫీసర్ నాగేశ్వర్ రెడ్డి, ఓ ఎస్ ఏ డాక్టర్ షహనాజ్, డాక్టర్ జె.శంకర్ స్వామి, డాక్టర్ గౌతమి, డాక్టర్ విద్య, డాక్టర్ శ్రీనివాస్, చంద్రశేఖర్ ప్రొఫెసర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత బస్సు ప్రయాణం దుర్వినియోగం పై చర్యలు చేపట్టాలి



**- తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులు పోగుల సైదులు గౌడ్**

**మిర్యాలగూడ డిసెంబర్ 29: (నేటి ఫోకస్ న్యూస్)**

తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలులో భాగంగా మొదటగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తూ తీసుకున్న నిర్ణయం హర్షనీయంగానే ఉన్నప్పటికీ ఈ పథకంలో కొంత దుర్వినియోగం అవుతున్న కారణంగా మరల సమీక్షలు జరిపి కొంత మార్పులు చేయాలని తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులు పోగుల సైదులు గౌడ్ ప్రభుత్వానికి సూచించారు. మహిళలకు బస్సు ప్రయాణంలో చాలావరకు ధనికులు ఉద్యోగస్తులు వ్యాపారస్తులు అధికంగా ప్రయాణించడం వల్ల నిజమైన అర్హులైన పేద మహిళలు మరియు అవసరానికి ప్రయాణించే పురుషులు కూడా ఇబ్బంది పడుతున్నారన్నారు. ప్రయాణం కోసం ప్రభుత్వం కల్పించదలచిన ఉచిత పాసులను తెల్ల రేషన్ కార్డు ఆధారంగా కల్పిస్తే దుర్వినియోగాన్ని నివారించవచ్చు అన్నారు. ఫలితంగా నిజంగా అవసరం ఉండి అర్హులైన వారు మాత్రమే ప్రయాణిస్తారు కావున పురుషులకు కూడా ఎటువంటి ఇబ్బంది లేకుండా ఉంటుందన్నారు. అదేవిధంగా ఆటోలకు, రిక్షాలకు జీవనోపాధి పెరుగుతుందన్నారు దీనిపై ప్రభుత్వం మరొకసారి పునరాలోచన చేసి నిజంగా అర్హులకు మేలు జరిగే విధంగా నిర్ణయం తీసుకోవాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రామకృష్ణంరాజు, జిల్లా ప్రధానకార్యదర్శి కర్నాటి శివరామకృష్ణ, యువజన సంఘం మండల అధ్యక్షులు నరేష్ ముదిరాజ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చెమట రామరాజు యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# అయోధ్య శ్రీరామ అక్షితల శోభాయాత్రను జయప్రదం చేయండి

**తొర్రూర్ (నేటి ఫోకస్ న్యూస్)డిసెంబర్ 29:** పట్టణ కేంద్రంలోని స్థానిక శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం నుండి ఈనెల 31వ తేదీ ఆదివారం ఉదయం 9 గంటలకు నిర్వహించనున్న న శోభాయాత్రను జయప్రదం చేయాలని కార్యక్రమ నిర్వాహకులు చలువాది సత్యనారాయణ, శివకుమార్ నాళ్ళ కృష్ణమూర్తి, కుమారస్వామి ఇమ్మడి రాంబాబు లు కోరారు. ఆలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాట్లాడుతూ ఎన్నో ఏళ్ల నిరీక్షణ తర్వాత జనవరి 22న అయోధ్య లో రామయ్య విగ్రహ ప్రాణ ప్రతిష్ట ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా అయోధ్య నుండి సీతారామచంద్రుల వద్ద పూజించబడిన అక్షితల కలశాలు,ఫోటోలు అందుకు సంబంధించిన ఆహ్వాన పత్రాలు వచ్చాయని,వాటితో పట్టణంలో శోభాయాత్రగా సన్నాయి మేళాలు, భాజా భజంత్రీలతో రామనామ



భజనలతో అంతా రామమయం అనే నినాదంతో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం నుండి నిర్వహిస్తామని, విధిగా తెల్లటి వస్త్రాలు ధరించి రావాలని ప్రతి ఒక్కరూ సాంప్రదాయ బద్ధంగా రామకార్యంలో పాల్గొని శోభాయాత్రను జయప్రదం చేయాలని కోరారు. ఈ అద్భుతమైన అవకాశం ను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకొని, పాల్గొని రామయ్య కృపకు పాత్రులు కాగలరని కోరుతున్నాం. అన్నారు. జనవరి 1 నుండి మండలంలోని గ్రామాలలో పట్టణంలోని అన్ని వార్డుల్లో గడపగడపకు అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అన్ని వర్గాల ప్రజలు ఆలయాల నిర్వాహకులు భక్త మండల్లు పాల్గొనాలని కోరారు ఈ కార్యక్రమంలో సుందర్ సత్సంగ్ మాతృ మండలి బాధ్యురాలు మాశెట్టి జమున, కేవ్ సింగ్, గుంటక సుబ్బారావు చలువాది ఉపేందర్, విజయ్ భాస్కర్, వెంకటేశ్వర్లు, సోమయ్య తదితరులు పాల్గొన్నారు..



# కొమ్మనపల్లి తండాలో ప్రజా పాలన దరఖాస్తులను స్వీకరించిన ఎంపీడీవో సింగారపు కుమార్

**తొర్రూర్ (నేటి ఫోకస్ న్యూస్)డిసెంబర్ 29:** మండల కేంద్రంలోని కొమ్మనపల్లి తండాలో శుక్రవారం ప్రజా పాలన దరఖాస్తులను తొర్రూరు వైస్ ఎంపిపి శ్యాంసుందర్ రెడ్డి,కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు సుంచు సంతోష్ లు, ఎంపీడీవో సింగారపు కుమార్ తో కలిసి స్వీకరించారు..ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలు కలిగిన ప్రజాపాలన దరఖాస్తులను అర్హులైన లబ్ధిదారులు వినియోగించుకోవాలని ప్రభుత్వ పథకాలు గ్రామీణ ప్రాంతాల్లో కాకుండా పట్టణ ప్రాంతాల్లో ఉన్న ప్రజలు కూడా సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాసంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందన్నారు. ప్రభుత్వం అంటే కేవలం తమ స్వాప్రయోజనాల కోసం అధికారంలోకి వచ్చి తమ సొంత ప్రయోజనాలకు ఉపయోగించుకునే ప్రభుత్వం కాదని అలాంటి వ్యవస్థను రూపుమాపి ప్రజావ్యవస్థను తీసుకువచ్చిన చరిత్ర కాంగ్రెస్ పార్టీ దని మరోసారి పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కొమ్మనపల్లి తండా సర్పంచ్ రమేష్ నాయక్,కాంగ్రెస్ పార్టీ నాయకులు ధర్మారపు మహేందర్,బాలాజీ నాయక్, మెగ్య నాయక్, బిచ్య నాయక్, రమేష్ నాయక్ లు ప్రజలు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# బోనకల్ పెట్రోల్ బంక్ నందు నూతన ట్యాంకుల ప్రారంభం

**(నేటి ఫోకస్ న్యూస్) ప్రతినిధి మాగి ముఖేష్,బోనకల్లు డిసెంబర్ 29:** బోనకల్ మండల కేంద్రం జగ్గయ్యపేట – వైరా రోడ్ లో గల శేషగిరిరావు పెట్రోల్ బంక్ నందు బంక్ యజమాని తుమ్మలపూడి శ్రీనివాసరావు కుమారుడు తుమ్మలపూడి నిరూపం చేతుల మీదగా అదనపు ట్యాంకులను ప్రారంభించినారు.ఈ కార్యక్రమంలో బంక్ యజమాని శ్రీనివాసరావు పాల్గొని మాట్లాడుతూ వినియోగదారులకు ఇబ్బంది కలగకూడదనే ఉద్దేశంతో బంకు నందు అదనపు ట్యాంకులను ప్రారంభించామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బంకు సిబ్బంది కోటపర్తి రామ్మూర్తి,సిహెచ్ హరి, మేరుగు శేషయ్య,బొబ్బిళ్ళ శేషు,మంద రవి,మంద అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# వివేకానంద టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వాలీబాల్ టోర్నీ

## అధ్యక్షులు నగేష్

**తొర్రూర్ (నేటి ఫోకస్ న్యూస్)డిసెంబర్ 29:** వివేకానంద టీచర్స్ అసోసియేషన్ చేర్యాల ఆధ్వర్యంలో అసోసియేషన్ 13వ వార్షికోత్సవం సందర్భంగా అసోసియేషన్ ప్రతినిధి కోడూరు మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక తొర్రూరు హైస్కూల్లో ఎంప్లాయిస్ కి వాలీబాల్ టోర్నమెంటు నిర్వహించడం జరిగింది..

**ఈ టోర్నమెంట్లో నాలుగు టీములు పాల్గొన్నాయి..**

ఇందులో గెలుపొందినటువంటి నరేష్ టీం కి స్వామి వివేకానంద పుట్టిన రోజు జనవరి 12న బహుమతులు అందజేయడం



జరుగుతుందని మధుసూదన్ రెడ్డి తెలిపారు.. ఈ కార్యక్రమంలో ఎంప్లాయిస్ వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షులు గొడిశాల నగేష్ ప్రధాన కార్యదర్శి దేవులపల్లి శంకర్ కోశాధికారి తుమ్మల ఫణీంద్ర అసోసియేషన్ ప్రతినిధులతో పాటుమడిపెద్ది విజయ్, అప్పిరెడ్డి వెంకట్ రెడ్డి,పోరండ్ల నాగరాజు, గొడిశాల రఘు, ఆడెపురవి, వెంకన్న, జనార్ధన్, సంతోష్, నవీన్, మహేష్,రామన్న, మురళి, విజయ్,దర్గా హుస్సేన్,సురేష్, కిరణ్, ఉపేందర్ , జాఫర్ అలీ, రోహిత్,భరత్ఆటగాళ్లు పాల్గొన్నారు...

# భార్గవి పుట్టినరోజు సందర్భంగా ఆదరణ సేవ ఫౌండేషన్ లో అన్నదానం

**(నేటి ఫోకస్ న్యూస్) ప్రతినిధి మాగి ముఖేష్,మధిర డిసెంబర్ 29:** మధిర పట్టణం సుశీల డిగ్రీ కాలేజ్ రోడ్ లో ఆదరణ సేవ ఫౌండేషన్ లో సత్య రామ్ ఈశ్వరి కుమార్తె భార్గవి పుట్టినరోజు సందర్భంగా శుక్రవారం నాడు వృద్ధుల కి మతిస్థిమితం లేని వారికి కేక్ కటింగ్ అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఆదరణ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు నిస్సి హరిణి భోజనం అందజేసిన సత్యారాం కుటుంబ సభ్యులకి ప్రత్యేక ధన్యవాదాలు భార్గవి కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.మధిర రెస్క్యూ టీం. ఆదరణ సేవ ఫౌండేషన్ 9963115303 నిస్సి





# డిప్యూటీ సీఎం పీఏగా శ్రీనివాసరావు

**(నేటి ఫోకస్ న్యూస్) ప్రతినిధి మాగి ముఖేష్,మధిర డిసెంబర్ 29:**




డిప్యూటీ సీ ఎం, ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క పర్సనల్ అసిస్టెంట్ గా తక్కెళ్ళపల్లి శ్రీని వాసరావు ని యమిస్తూ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు.గతంలో సీఎల్పీ నేతగా ఉన్న భట్టి విక్రమార్కకు ఆయనే పీఏగా ఉన్నారు. గతంలో చేసిన ఆయన పనితీరును మెచ్చిన భట్టి తిరిగి శ్రీనివాసరావును వ్యక్తిగత సహాయకులుగా నియమించుకున్నారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్కకు పీఏ కృతజ్ఞతలు తెలిపారు.

# అసంపూర్తి కల్వర్ట్ డ్రైనేజ్ బ్రిడ్జి నిర్మాణం పనులు వెంటనే పూర్తి చేయించాలి

## గ్రేటర్ మున్సిపల్ కమీషనర్ ను డిమాండ్ చేసిన వరంగల్ పౌర స్పందన వేదిక

**హన్మకొండ (నేటి ఫోకస్ న్యూస్)డిసెంబర్ 29:** అలంకార్ జంక్షన్ నుండి ఎడమ వైపుగ అజరా హాస్పిటల్ ముందు ప్రధాన రహదా రిని కలిపే రహదారి లోని మురుగు నీటి కాలువ పై నిర్మిస్తున్న బ్రిడ్జి నిర్మాణ పనులు ప్రారంభించి రెండేండ్లు దాటినా నేటి వరకు పూర్తి చేయక పోవడం విచారకరం... దీని వల్ల అటువైపుగా ప్రతి రోజు వాహనాలతో రద్దీగా వుండే రహదారి డ్రైనేజీ కల్వర్టు బ్రిడ్జి



పనులు పెండింగు వుండటంతో వాహనదా రులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నట్లు పౌర స్పందన వేదిక పరిశీలనలో వెల్ల డయింది. కాబట్టి వెంటనే అసంపూర్తి బ్రిడ్జి నిర్మాణ పనులు పూర్తి చేయించాలని వరం గల్ మహానగర పాలక సంస్థ కమీషనర్ ను డిమాండ్ చేస్తున్నామని వేదిక ప్రధాన కార్యదర్శి నల్లెల్ల రాజయ్య తెలియజేశారు...

# ముష్టికుంట్ల గ్రామంలో ఫ్రీ హెల్త్ క్యాంప్ విజయవంతం

## -మమ్మద్ జానీ జ్ఞాపకార్థం హిమావాలి కుమారుడైన వజిరుద్దీన్ ఆధ్వర్యంలో

**(నేటి ఫోకస్ న్యూస్) ప్రతినిధి మాగి ముఖేష్,బోనకల్లు డిసెంబర్ 29:** బోనకల్ మండలంలోని ముష్టికుంట రైతు వేదికలో మమ్మద్ జానీ జ్ఞాపకార్థం హిమావాలి కుమారుడైన వజిరుద్దీన్ ఆధ్వర్యంలో ఫ్రీ హెల్త్ క్యాంప్ జరిగింది.ఈ క్యాంపులో డాక్టర్.వజిరుద్దీన్ (ఆర్థోపెడిక్ సీనియర్ కన్సల్టెంట్), డాక్టర్.అయేషా యూనిస్ (ఎమ్మెస్ జనరల్ సర్జన్), డాక్టర్.అప్స యునిస్ ఎమ్మెస్ (గానకాలజిస్ట్), డాక్టర్.ఆట యు ఆర్ రెహమాన్ (ఎంబిబిఎస్ జనరల్ ఫిజీషియన్) లు ముష్టికుంట గ్రామ ప్రజలకు ఫ్రీ హెల్త్ క్యాంప్ నిర్వహించారు. బాధితులకు మందులు ఫ్రీగా అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో హాస్పిటల్ టెక్నీషియన్స్,కాశీం సాహెబ్, షరీఫ్, రెహమాన్, రహీం, ఇజాజ్, గుడ్ సాహెబ్, ఆరిఫ్, ఇతరులు పాల్గొన్నారు.



## అంధకారంలో ఉమ్మడి

## అమ్రాబాద్ మండలం

◆ అచ్చంపేట నుంచి సమస్య ఉందని విద్యుత్ శాఖ అధికారులు

**ఉమ్మడి అమ్రాబాద్ మండలం ప్రతినిధి ( నేటి ఫోకస్ న్యూస్) డిసెంబర్ 29**

ఉమ్మడి అమ్రాబాద్ మండలంలోని గ్రామాలలో విద్యుత్ సరఫరా ఎప్పుడు అవుతుందో లేదో తెలియని పరిస్థితి శుక్రవారం రాత్రి విద్యుత్ సరఫరా ఆకస్మితంగా నిలిచిపోవడంతో సాయంత్రం ఏడు గంటల ప్రాంతంలో నిలిచిపోవడంతో విద్యుత్ శాఖ అధికారులకు సమాచారం అడగడంతో వారి సమాధానం రేపు అనగా శనివారం విద్యుత్ సరఫరా పునర్ సరఫరా జరుగుతుందని తెలుపడంతో చిన్నపిల్లల వృద్ధులు అనేక ఇబ్బందులు గురికావడం జరుగుతుంది. కావున విద్యుత్ సరఫరా అతి తొందరలో పునరుద్ధరించగలరని ఉమ్మడి అమ్రాబాద్ మండల ప్రజలు విద్యుత్ శాఖ అధికారులను కోరుతున్నారు.



## లచ్చయ్య ని పరామర్శించిన జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు

**(నేటి ఫోకస్ న్యూస్) ప్రతినిధి మాగి ముఖేష్,చింతకాని డిసెంబర్ 29:**

చింతకాని మండలం నాగులవంచ గ్రామంలో మార్కెట్ కమిటి డైరెక్టర్ వంకాయలపాటి లచ్చయ్య కి ఇటీవల ప్రమాదవశాత్తు చెయ్యి ఫ్రాక్చర్ అవ్వడంతో వారిని జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు పరామర్శించారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రవేశాలకు దరఖాస్తు...

**అచ్చంపేట నియోజకవర్గం (నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి) ఆర్ భరత్ డిసెంబర్ 29**



అచ్చంపేట లోని సాంఘీక సంక్షేమ బాలుర గురుకుల కళాశాల, పాఠశాలలో ఐదో తరగతి 2024-25 విద్యా సంవత్సరానికి గాను ప్రవేశాలకు దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని ప్రిన్సిపాల్ రాములు నాయక్ తెలిపారు. ఇంటర్ లో ఎంపీసీ, బైపీసీ గ్రూపులకు సంబంధించి విద్యార్థుల వచ్చే నెల 15లోపు తగిన ఫీజు చెల్లించి దరఖాస్తు చేసుకోవాలని, అదే విధంగా ఐదో తరగతి ప్రవేశాల కోసం వచ్చే నెల 6లోపు తగిన ఫీజు చెల్లించి దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

# నూతన గ్రామ సచివాలయం ప్రారంభోత్సవం



◆ ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ




**అచ్చంపేట నియోజకవర్గం (నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి) ఆర్ భారత్ డిసెంబర్ 29**

లింగాల మండలం జలగోపల్లె గ్రామంలో నూతనంగా గ్రామ సచివాలయం ప్రారంభోత్సవ వేడుకల్లో పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ స్థానిక గ్రామ సర్పంచ్తో కలిసి ఈ కార్యక్రమంలో రిబ్బన్ కట్ చేసి ప్రారంభోత్సవం చేయడం జరిగినది. ఏ సందర్భంగా అక్కడ ప్రారంభోత్సవ సభా కార్యక్రమంలో గ్రామంలో తప్పకుండా అభివృద్ధి సంక్షేమ పథకాలు అందిస్తామని గ్రామంలో వాల్మీకి దేవాలయం చదువుకోవడానికి బడి లో అదనపు తరగతుల సదుపాయం కోసం. కృషి చేస్తానని మరియు గ్రామానికి రోడ్డు రవాణా సౌకర్యం ఉండే విధంగా చర్యలు తీసుకుంటానని, మరియు ఆర్టీసీ డిఎం తో మాట్లాడే గ్రామానికి బస్సు సౌకర్యం కల్పిస్తానని, గ్రామంలో నెలకొన్న సమస్యలను తప్పకుండా పరిష్కారమయ్యే విధంగా నా వంతు కృషి చేస్తానని తెలియజేయడం జరిగినది. కార్య క్రమంలో రాష్ట్ర నాయకులు శ్రీనివాస్ రావు గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగినది.

### భార్య, అత్త మామ బామ్మర్ది వేధింపులకి

# బలైన భర్త

**మాడుగులపల్లి డిసెంబర్ : 29 (నేటి ఫోకస్ న్యూస్)**



భార్య మరియు తన కుటుంబ సభ్యుల వేధింపులకి పురుగుల మందు తాగి వ్యక్తి చనిపోయిన ఘటన మాడ్గులపల్లి మండల పరిధిలో జరిగింది. మాడ్గులపల్లి యస్.ఐ కె. నరేష్ గారు తెలిపినా వివరాల ప్రకారం మిర్యాలగూడ మండలం గోగువారిగూడెం గ్రామానికి చెందిన సాధినేని గోవిందా రావు తండ్రి నారాయణ వయసు 32సంవత్సరలు గత సంవత్సర%శీ% మిర్యాలగూడ లోని ఇందిరమ్మ కాలనీ కి చెందిన చలామంద కూతురు శ్రీవిద్య తో వివాహం జరిగింది. అప్పటినుండి మృతుడు అత్త గారి ఇంటి వద్ద ఉంటూ వ్యవసాయం చేస్తూ ఉండే వాడు, కాగా తరుచు మృతుడి భార్య, అత్త మామలు, బామ్మరిదీ తో గొడవలు జరుగుతుండేవి అని, అలానే తేది 28/12/2023 రోజున మృతుడు పెద్ద దేవులపల్లి గ్రామ శివారులో గల ఇమామ్ ఖాన్ కౌలు పొలంలో పని చేస్తుండగా, మృతుడి భార్య శ్రీ విద్య, మామ యాలమంద, అత్త లలిత, బామ్మరిదీ వీర కృష్ణ, మృతుడితో గొడవ పడి కర్రలతో కొట్టి, చావరాదు అని విలువ తిట్టగా, మృతుడు తీవ్ర మనస్థాపనికి గురి అయి అక్కడ గల పురుగుల మందు తాగగా, చికిత్స నిమిత్తం మిర్యాలగూడ లోని ప్రభుత్వ హాస్పిటల్ కి తరలించగా, చికిత్స పొందుతూ చనిపోయారు అని మృతుడి అన్న సాధినేని. సైదా రావు ఇచ్చిన దరఖాస్తు పై కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించనైనది అని యస్.ఐ కె. నరేష్ గారు తెలిపారు.

### డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రజా భవన్‌లో

# డిసెంబర్ 30న ప్రజావాణి

**అచ్చంపేట నియోజకవర్గం (నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి) ఆర్ భరత్ డిసెంబర్ 29**

అచ్చంపేట నియోజకవర్గంలోని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ఆదేశాల మేరకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రజా భవన్ (క్యాంప్ ఆఫీస్ ) లో డిసెంబర్ 30 వ తారీకు రోజున ప్రజావాణి కార్యక్రమము ఉంటుంది కావున నియోజకవర్గ ప్రజలు వారి సమస్యలను వచ్చి ఎక్కడ దరఖాస్తు చేయవలసిందిగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రజా భవన్ ప్రకటన ద్వారా తెలియజేయడం జరిగినది. ఈ ప్రజావాణి కార్యక్రమంలో నియోజకవర్గస్థాయి అధికారులందరూ ఉండాలని ఆదేశించడం జరిగినది. నాడు ఇచ్చిన మాటకు కట్టుబడి అందరికో అందుబాటులో %మీానా% అనే పాలసీని అచ్చంపేట ప్రజలందరికీ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలియజేయడం జరిగినది.

# 6 గ్యారంటీల అమలు చేసి తీరుతాం

**అచ్చంపేట నియోజకవర్గం (నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి) ఆర్ భరత్ డిసెంబర్ 29**



లింగాల పట్టణం లో నిర్వహించిన ప్రజా పాలన అభయ హస్తం దరఖాస్తు స్వీకరణ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ మాట్లాడుతూ తెలంగాణలో ఇందిరమ్మ రాజ్యాన్ని స్థాపించి .అచ్చంపేట సంపదను ప్రజలకు అంకితం చేస్తాం అన్నారు .మాది బెదిరించే ప్రభుత్వం కాదు ప్రజలకు సేవ చేసే ప్రభుత్వము అందరికీ ఆరు గ్యారంటీలు అందజేస్తాం అభివృద్ధికి తోడు పడతామన్నారు .బిఆర్ఎస్ పాలనలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వకపోవడం దుర్మార్గంమైచర్య .బిఆర్ఎస్ కలలు నిజం కానివ్వం. 6 గ్యారంటీలు అమలుచేసి తీరుతాంఅన్నారు. మా ప్రభుత్వం ఒక వర్గానికి ఒక వ్యక్తికి సంబంధించిన ప్రభుత్వం కాదు మాది.మా పార్టీలోకి వస్తేనే ఇల్లు ఇస్తామని బెదిరించే ప్రభుత్వం కాదు మాది.తెలంగాణ బిడ్డలై ఉన్న ప్రతి ఒక్కరూ 6 గ్యారెంటీలు పొందడానికి దరఖాస్తు చేసుకోవచ్చు.సంక్షేమ పథకాలు అమలులో ఎలాంటి రాజకీయ పక్షపాతం తాము వహించేది లేదు.అర్హులైన ప్రతి ఒక్కరికి 6 గ్యారంటీలు కచ్చితంగా అందిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు శ్రీనివాసరావు, అచ్చంపేట జడ్పిటిసి మంత్రియా నాయక్,శ్రీనివాస రాథోడ్ మరియు లింగాల మండల స్థాయి అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొనడం జరిగినది.

# చెంచు పెంటల ప్రజల సుస్థిర జీవనోపాధికి ప్రణాళికలు సిద్ధం : జిల్లా కలెక్టర్

- పి. ఉదయ్ కుమార్

**చీఫ్ మేనేజర్ మహిళలతో ప్రధానమంత్రి జన్ జాతీయ ఆదివాసి న్యాయ అభియాన్ కరదీపిక ఆవిష్కరణ**

**ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్) చారకొండ వెంకటేష్ డిసెంబర్ 29:**





ప్రతి చెంచు వ్యక్తికి ఆధార్ కార్డ్, ఆయుష్మాన్ భారత్ కార్డు, జన్ మన్ బ్యాంక్ అకౌంట్, కిసాన్ క్రెడిట్ కార్డులను అందించాలి, నాగర్ కర్నూల్ జిల్లాలోని చెంచుల జీవనోపాదులు మెరుగుపరిచేందుకు పిఎమ్ జన్జాతి ఆదివాసి న్యాయ మహా అభియాన్ (పిఎమ్-జన్మన్) పథకం ద్వారా లబ్ధి చేకూరించేలా చెంచుల సుస్థిరమైన జీవనస్థితిగతుల పూర్తిస్థాయి వివరాలను సిద్ధం చేసినట్లు జిల్లా కలెక్టర్ ఉదయ్ కుమార్ తెలిపారు. శుక్రవారం సాయంత్రం మన్ననూర్ ఐటిడిఏ కార్యాలయంలో కేంద్ర ప్రభుత్వ ప్రతినిధి చీఫ్ మేనేజర్ భాగ్యరాజ్ తో కలిసి చెంచుపెంటల స్థితిగతులు, ప్రధాన మంత్రి జనజాతి ఆదివాసీ న్యాయ మహా అభియాన్ ద్వారా గృహాలు మరియు నివాసాలను సురక్షిత గృహాలు, స్వచ్ఛమైన తాగునీరు మరియు వంటి ప్రాథమిక సౌకర్యాలు పారిశుధ్యం, విద్య, ఆరోగ్యం,పోషణకు మెరుగైన ప్రాప్యత, రహదారి మరియు టెలికాం కనెక్టివిటీ మరియు స్థిరమైన జీవనోపాధి అవకాశాల 11 అంశాలపై జిల్లా కలెక్టర్ ఉదయ్ కుమార్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..... కేంద్ర ప్రభుత్వం ద్వారా చెంచులకు సుస్థిర గృహాలు పరిశుద్ధమైన త్రాగునీరు విద్య ఆరోగ్యం పోషకాహారం రోడ్లు టెలికం కనెక్టివిటీ లాంటి 11 అంశాలను ఏర్పాటు చేసేందుకు ప్రధానమంత్రి జన జాతి ఆదివాసి న్యాయ మహా అభియాన్ ద్వారా కేంద్ర ప్రభుత్వం వసతులను కల్పించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రతి చెంచు చెంచు కుటుంబంలోని ప్రతి వ్యక్తికి ఆధార్ కార్డు, ఆయుష్మాన్ భారత్ కార్డు ఉండేలా చూడాలన్నారు. గిరిజన చెంచు ప్రజలు అటవీ ప్రాంతాలలోని కుటుంబాలు, ఆవాసాలను రహదారులు, టెలి కమ్యూనికేషన్లు, విద్యుత్, సురక్షిత గృహాలువంటి ప్రాథమిక సౌకర్యాలతో అనుసంధానించే ప్రణాళిక రూపొందించి భారత ప్రభుత్వానికి నివేదికలను అందించే ప్రణాళికలపై ఆయన అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా చెంచు ప్రజలకు పరిశుభ్రమైన తాగునీరు, పారిశుధ్యం, విద్య, ఆరోగ్యం, పోషణల మెరుగైన లభ్యతసహా సుస్థిర జీవనోపాధి అవకాశాలు కల్పించేందుకు అధికారులు కృషి చేయాలన్నారు. వీటితోపాటు కేంద్ర ప్రభుత్వంలోని 9 మంత్రిత్వ శాఖల పరిధిలోగల 11 ప్రస్తుత కార్యక్రమాల సమన్వయంతో ఈ కార్యక్రమం అమలు చేయబడుతుందన్నారు. అందులో'పిఎంజిఎస్'వై, పిఎంజిఎవై, జల్ జీవన్ మిషన్ తదితరాలన్నిటినీ మారుమూల ఆవాసాలు వర్తింపజేసేలా కొన్ని పథకాలను అమలు చేసేలా ప్రణాళికలను రూపొందించి అందజేయనున్నట్లు తెలిపారు. 'పిఎంజెఎవై చెంచు ప్రజల ఆరోగ్య రక్తహీనత వ్యాధి నిర్మూలన, క్షయ నిర్మూలన, వందశాతం రోగనిరోధక టీకాలు, పిఎం సురక్షిత మాతృత్వ యోజన, పిఎం మాతృ వందన యోజన, పిఎం పోషణ్, పిఎం జన్ ధన్ యోజన తదితరాలన్నీ క్షేత్ర స్థాయిలో అమలయ్యేలా అధికారులు కృషి చేయాలని ఆదేశించారు. వీటికి సంబంధించిన అన్ని శాఖల అధికారులు చెంచు పెంటల్లో నివసించే చెంచు గృహాల సమగ్ర సమాచార వివరాలను సేకరించిన వాటిని సమర్పించాలని సూచించారు.చెంచు ప్రజల సుస్థిర జీవనోపాదుల కల్పనకు సమగ్ర సమాచార వివరాలను సేకరించడం పూర్తయిందని తెలిపారు. నల్లమల అటవీ ప్రాంతంలో 20 చెంచుగుడాలు టైగర్ రిజర్వ్ జోన్ పరిధిలో ఉన్నాయని, విద్యుత్తు ఏర్పాటుకు అవకాశం లేని కారణంగా సోలార్ ద్వారా విద్యుత్ ఏర్పాటు చేయడం జరిగిందని, చెంచు గృహాల నిర్మాణాలతోపాటు మంచినీటి వసతి కల్పించడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా ముఖ్యంగా పర్యాటక కేంద్రంగా అభివృద్ధిపరిచి చెంచుల ఆర్థిక జీవనోపాధికి ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు తయారు చేయడం జరిగిందని తెలిపారు.విద్య వైద్యం త్రాగునీరు తదితర అంశాల పట్ల పూర్తిస్థాయిన అధ్యయనం చేసి మెరుగైన సదుపాయాల కల్పనకు కృషి చేయడం జరుగుతుందని, అందుకు అనుగుణంగానే ప్రణాళికలను రూపొందించడం జరుగుతుందని, కలెక్టర్ ఉదయ్ కుమార్ సమావేశంలో వివరించారు.కేంద్ర ప్రభుత్వ ప్రతినిధి చీఫ్ మేనేజర్ భాగ్యరాజ్ మాట్లాడుతూ.... విద్య, వైద్యం అంగన్వాడి, విద్యుదీకరణ, మంచినీటి రహదారులు గృహ నిర్మాణం తదితర అంశాలపై ప్రణాళికలను రూపొందించి అందించాలని కోరారు. భారత ప్రభుత్వం గిరిజన ఆవాసాల ప్రజల అభ్యున్నతికై కృషి చేస్తుందని అందుకు అనుగుణంగా క్షేత్రస్థాయిలో అధికారులు కృషి చేయాలన్నారు. ప్రజలకు అవగాహన కల్పించేలా కార్యక్రమాలు నిర్వహించాలని మీడియా సోషల్ మీడియా ద్వారా ప్రచారాలు నిర్వహించి గిరిజన ఆవాస ప్రజలను చైతన్య పరచాలని సూచించారు.ప్రధానమంత్రి జన్ జాతీయ ఆదివాసి న్యాయా అభియాన్ కరదీపికను జిల్లా కలెక్టర్ చీఫ్ మేనేజర్ భాగ్యరాజ్ చెంచు మహిళలతో కలిసి ఆవిష్కరించారు. ఈ సమావేశంలో గిరిజన సంక్షేమ శాఖ అధికారి కమలాకర్ రెడ్డి, జిల్లా పీసా కోఆర్డినేటర్ లలిత, జిసిసి మేనేజర్ మన్ననూర్ ఐటిడిఏ మేనేజర్ జాఫర్ హుస్సేన్ డిపిఎం లక్ష్మయ్య, అరుణ దేవి, ఏపిడి చంద్రశేఖర్, డిపిఎంలు వెంకటేష్, సుధాకర్, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ

- ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ

**అచ్చంపేట నియోజకవర్గ (నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి)**

**ఆర్ భారత్ డిసెంబర్ 29**




అచ్చంపేట పట్టణంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రజా భవన్ క్యాంప్ ఆఫీస్ ఆఫీసులో పదర మండలానికి చెందిన కళ్యాణ లక్ష్మి చెక్కులను స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ చేతుల మీమిదగా లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరిగినది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ మాట్లాడుతూ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన కళ్యాణ లక్ష్మి హామీని కాంగ్రెస్ పార్టీ గెలిచిన తర్వాత ఆయన వారికి ఒక లక్ష 16 రూపాయలతో పాటు తులం బంగారమును మన ప్రాంత వాసి అయిన నల్లమల్ల ముద్దుబిడ్డ సీఎం రేవంత్ రెడ్డి తప్పనిసరిగా పెళ్ళికానుక స్కీంను బడుగు బలహీనవర్గా పేద ప్రజల కోసం అమలు చేస్తారని తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో పదర మండల నాయక్ తాసిల్దార్ భీష్మ నాయక్, అచ్చంపేట జడ్పిటిసి మంత్రియా నాయక్, గ్రామ సర్పంచ్ ప్రవీణ్ కుమార్, వంకేశ్వరం సర్పంచ్ ఎం దశరథం నాయక్,పదరా మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రామలింగయ్య యాదవ్,వెంకటయ్య, లడ్డు యాదవ్, మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొనడం జరిగినది.

## ఉరి వేసుకొని యువతి మృతి

**మాడుగులపల్లి డిసెంబర్ : 29 (నేటి ఫోకస్ న్యూస్)**



ఉరి వేసుకొని యువతి చనిపోయిన ఘటన మాడ్గులపల్లి మండల పరిధిలో జరిగింది, మాడ్గులపల్లి యస్.ఐ. కె. నరేష్ గారు తెలిపిన వివరాల ప్రకారం మాడ్గులపల్లి మండలం చెర్వుపల్లి గ్రామానికి చెందిన కొండా వెంకన్న కి ఇద్దరు ఆడపిల్లలు సంతానం కలరు. పెద్ద కూతురికి వివాహం కాగా, రెండవ కూతురు కొండా రాజేశ్వరి వయసు18 సంవత్సరాలు తండ్రి వెంకన్న, ఇంటర్మీడియట్ పూర్తి చేసి ఇంట్లో ఉంటుంది, కాగా గత సంవత్సర కాలం నుండి రాజేశ్వరి కడుపు నొప్పితో బాధపడేది, తేది : 28/12/2023 రోజున సాయంత్రం 6 గంటల సమయంలో ఇంట్లో ఎవ్వరు లేని సమయంలో తీవ్ర కడుపు నొప్పి రాగ, తట్టుకోలేక, మన స్థాపనికి గురై ఇంట్లో ఉన్న ఫ్యాన్ కి చీరతో ఉరి పెట్టుకొని చనిపోయింది అని మృతురాలు తండ్రి కొండా వెంకన్న ఇచ్చిన దరఖాస్తు పై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించిననైనది అని యస్.ఐ. కె. నరేష్ గారు తెలిపారు.

## రాజీవ్ నగర్ కాలనీని అన్ని హంగులతో అభివృద్ధి చేస్తా

- ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ

**అచ్చంపేట నియోజకవర్గం (నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి)**

**ఆర్ భరత్ డిసెంబర్ 29**



అచ్చంపేట పట్టణంలోని రాజీవ్ నగర్ కాలనీ నీ అన్ని రంగాల్లో అన్ని రంగులతో అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే డాక్టర్ చెక్కుడు వంశీకృష్ణ అన్నారు. శుక్రవారం రాజీవ్ నగర్ కాలనీలో ఏర్పాటు చేసిన జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రాజీవ్ నగర్ కాలనీ అప్పటి ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి పల్లెబాట కార్యక్రమంలో భాగంగా నిరుపేదలకు రాజీవ్ నగర్ కాలనీలో ప్లాట్లు ఇవ్వడం జరిగిందని ఆయన పేర్కొన్నారు.అదేవిధంగా ఇండ్ల నిర్మాణానికి చేయూతను అందించడం జరిగిందని తెలిపారు. గత బిఆర్ఎస్ పదేళ్ల పాలనలో రాజీవ్ నగర్ కాలనీ అభివృద్ధికి నోచుకోలేదని ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్నట్టు ఈ కాలనీ వాసులు మా దృష్టికి తీసుకువచ్చారు. కాలనిలో పర్యటించి అక్కడ నెలకొన్న సమస్యలను చూసి వచ్చే రెండు సంవత్సరాలలో రాజీవ్ కాలనీని అన్ని హంగులతో అభివృద్ధి చేసి చూపిస్తానని కాలనీవాసులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి మంత్రియా నాయక్,కాంగ్రెస్ సీనియర్ నేత మేరు శ్రీనివాసులు,కౌన్సిలర్. గౌరీ శంకర్ , రాజేందర్, కటకం రఘురాం, కాశన్న యాదవ్, వినోద్, భాస్కర్, శరన్ గౌడు, సంతు, శివశంకర్,ప్రసాద్,తదితరులు పాల్గొన్నారు.